جمعية خدمة المحتوى
الإسلامي باللغات

అల్-ఇస్లాము
పవిత్ర ఖుర్ఆన్ మరియు
సున్నత్' నబవి వెలుగులో
'ఇస్లాం ధర్మం యొక్క సంక్షిప్త వివరణ'

الإِسْلاَمُ – نُبْذَةٌ مُوجَزَةٌ عَنِ الإِسْلاَمِ (مُجَرَّدَةٌ عَنِ الأَدِلَّةِ)

తెలుగు

تلغو

ఇస్లామీయ విషయాలను వివిధభాషలలో అందించే
సేవా సంఘం యొక్క శాస్త్రీయ కమిటీ

ⓒ جمعية خدمة المحتوى الإسلامي باللغات ، ١٤٤٧هـ

جمعية خدمة المحتوى الإسلامي باللغات
الإسلام نبذة موجزة عن الإسلام مجردة عن الأدلة - تلغو. / جمعية خدمة المحتوى الإسلامي باللغات - ط١. -. الرياض ، ١٤٤٧هـ
١٩ ص ؛ ..سم

رقم الإيداع: ١٤٤٧/١٨٠٤٤
ردمك: ٩٧٨-٦٠٣-٥١٧-٢٩٤-٣

Partners in Implementation

Content Association

Rowad Translation

Byenah

IslamHouse

This publication may be printed and disseminated by any means provided that the source is mentioned and no change is made to the text.

Tel : +966 50 244 7000
info@islamiccontent.org
Riyadh 13245-2836
www.islamiccontent.org

الإِسْلَامُ
نُبْذَةٌ مُوجَزَةٌ عَنِ الإِسْلَامِ
مُجَرَّدَةٌ عَنِ الأَدِلَّةِ

అల్-ఇస్లాము

పవిత్ర ఖుర్ఆన్ మరియు సున్నత్' నబవి వెలుగులో

'ఇస్లాం ధర్మం యొక్క సంక్షిప్త వివరణ'

اللَّجْنَةُ العِلْمِيَّةُ
بِجَمْعِيَّةِ خِدْمَةِ المُحْتَوَى الإِسْلَامِيِّ بِاللُّغَاتِ

ఇస్లామీయ విషయాలను వివిధభాషలలో అందించే
సేవా సంఘం యొక్క శాస్త్రీయ కమిటీ

بِسْمِ اللهِ الرَّحْمَنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

అల్-ఇస్లాము

పవిత్ర ఖుర్ఆన్ మరియు సున్న త్' నబవి వెలుగులో

'ఇస్లాం ధర్మం యొక్క సంక్షిప్త వివరణ'

దీనిలో పేర్కొనబడిన అంశాల ప్రామాణిక ఆధారాలు.[1] ఇది ఇస్లాం యొక్క సంక్షిప్త పరిచయాన్ని తెలియజేసే చాలా ముఖ్యమైన సందేశము. ఇది ఇస్లాం ధర్మం యొక్క మూల సిద్ధాంతాలు, బోధనలు మరియు దాని శుభాలను వాటి అసలు మూలాధారాలైన దివ్యఖుర్ఆన్ మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సున్నతు ఆధారాలపై తయారు చేయబడింది. ఈ సందేశం యొక్క సంబోధితులు - పరిస్థితులు మరియు పరిసరాల రీత్యా ప్రతీ కాలంలోని మరియు ప్రతి ప్రదేశంలోని విభిన్న భాషలు మాట్లాడే ముస్లిములు మరియు ముస్లిమేతర స్త్రీపురుషులు.

[1] ఈ సందేశం యొక్క అసలు ప్రతి దివ్యఖుర్ఆన్ మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సున్నతుల ఆధారాలతో సహా ఉన్నది. దీనిని ఈ లింకులో పొందగలరు: https://islamhouse.com/te/books/2831566

1. ‘ఇస్లాం ధర్మము’ - అల్లాహ్ తరుపున మానవులందరి కొరకు పంపబడిన శాశ్వతమైన అంతిమ దైవసందేశము.

2. ‘ఇస్లాం ధర్మము’ ఒక జాతికి లేదా ఒక దేశానికి మాత్రమే చెందిన ఒక ప్రత్యేక ధర్మము అస్సలు కాదు, ఇది సర్వమానవాళి కొరకు అల్లాహ్ పంపిన అంతిమ ధర్మము.

3. ఇస్లాం ధర్మము అనేది పూర్వ ప్రవక్తలు మరియు సందేశహరులు (అలైహిస్సలాం) తమ తమ జాతులకు అందించిన సందేశాలను పూర్తి చేయడానికి వచ్చిన ఒక చిట్టచివరి దివ్యసందేశము.

4. దైవప్రవక్తలందరి (అలైహిస్సలాం) ధర్మము ఒక్కటే, కానీ వారి ధర్మశాసనాలు మాత్రం భిన్నమైనవి.

5. సమస్త ప్రవక్తలు ఈమాను (విశ్వాసం) వైపుకు పిలిచినట్లుగా: అంటే నూహ్, ఇబ్రాహీం, మూసా, సులైమాన్, దావూద్ మరియు ఈసా అలైహిస్సలాం పిలిచినట్లుగా, ఇస్లాం ధర్మము కూడా ఈమాన్ వైపు 'ఆహ్వానిస్తున్నది', అదేమిటంటే నిశ్చయంగా మన ప్రభువు 'అల్లాహ్' యే సర్వ లోకాల సృష్టికర్త, ఉపాధికర్త, జీవన్మరణాలకు కారకుడు, విశ్వసామ్రాజ్యాధినేత మరియు ఆయనే సకలవ్యవహారాలు నిర్వహించువాడు, వాత్సల్యవంతుడు, కరుణామయుడు.

6. పరమ పవిత్రుడు మరియు మహోన్నతుడైన అల్లాహ్ యే సృష్టికర్త మరియు ఆయన ఒక్కడే ఆరాధనకు అర్హుడు, మరియు ఆయనతో పాటు ఇతరులను ఆరాధించకూడదు.

7. అల్లాహ్ - ఆయనే విశ్వంలో మన కంటికి కనబడే మరియు మన కంటికి కనబడని ప్రతీదీ సృష్టించిన సృష్టికర్త. ఆయన తప్ప, సమస్తం ఆయన సృష్టించినదే మరియు అల్లాహ్ యే భూమ్యాకాశాలను ఆరు రోజుల్లో సృష్టించాడు.
8. పరమ పవిత్రుడు మరియు మహోన్నతుడు అయిన అల్లాహ్ కు తన సామ్రాజ్యంలో, సృష్టిలో, కార్యనిర్వహణలో లేదా ఆరాధనలో ఎలాంటి భాగస్వామ్యమూ లేదు.
9. పరమ పవిత్రుడు మరియు మహోన్నతుడు అయిన అల్లాహ్ ముమ్మాటికీ ఎవ్వరినీ కనలేదు మరియు ఆయనను ఎవ్వరూ కనలేదు. ఆయనకు సరిసమానమైనది కానీ, ఆయనను పోలినది కానీ విశ్వంలో ఏదీ లేదు.
10. పరమ పవిత్రుడు మరియు మహోన్నతుడు అయిన అల్లాహ్ తన సృష్టిలోని ఏ జీవిలోనూ అవతరించడు మరియు తన సృష్టిలోని ఏ జీవి శరీర ఆకృతునీ దాల్చడు.
11. పరమ పవిత్రుడు మరియు మహోన్నతుడు అయిన అల్లాహ్ తన దాసుల పట్ల అమితంగా కనికరించేవాడు మరియు దయ చూపేవాడు. కాబట్టి మానవజాతి మార్గదర్శకం కోసం ప్రవక్తలను ప్రభవింప జేశాడు మరియు దైవగ్రంథాలను అవతరింప చేశాడు.
12. అల్లాహ్ అత్యంత దయగల ప్రభువు, ఆయన ఏకైకుడు, పునరుత్థాన దినమున శీఘ్రంగా తన సృష్టిరాశుల లెక్క తీసుకుంటాడు. వారందరినీ వారి సమాధుల నుండి లేపి,

పునర్జీంపజేసి, ఆ తరువాత ప్రతీ వ్యక్తికీ అతను / ఆమె చేసిన మంచి - చెడులకు తగిన ప్రతిఫలం ఇస్తాడు. ఎవరైతే ఒక మోమిన్ (దైవవిశ్వాసి)గా జీవిస్తూ, సత్కార్యాలు చేస్తాడో అతని కొరకు [పరలోకంలో] ఎన్నటికీ అంతం కాని శాశ్వత అనుగ్రహాలు ఉంటాయి, మరెవరైతే అవిశ్వాసిగా జీవిస్తూ, దుష్కార్యాలకు పాల్పడుతాడో అతని కొరకు పరలోకంలో అతి ఘోరమైన శిక్ష ఉంటుంది.

13. పరమ పవిత్రుడు మరియు మహోన్నతుడు అయిన అల్లాహ్ ఆదమును మట్టితో సృష్టించాడు. ఆ తర్వాత అతని సంతానాన్ని వ్యాపింప జేసాడు, నిజానికి ప్రజలందరి మూల ధాతువు ఒక్కటే - ఒకరికి మరొకరిపై, ఒక జాతికి మరొక జాతిపై ఎలాంటి విశిష్ఠతా, ఆధిక్యతా లేదు - కేవలం తఖ్వా (దైవభీతి) లో తప్ప.

14. ప్రతీ శిశువు 'సహజ స్వభావం' పైనే పుట్టించబడతాడు.

15. ఏ మనిషీ, పుట్టుకతోనే పాపిగానో లేదా ఇతరుల పాపానికి వారసుడిగానో జన్మించడు.

16. మానవ సృష్టి యొక్క పరమార్థం అంటే ముఖ్యోద్దేశ్యం: స్వచ్ఛంగా ఏకైకుడైన అల్లాహ్ ను మాత్రమే ఆరాధించడం.

17. ఇస్లాం ధర్మం మనిషికి గౌరవ స్థానం ప్రసాదించినది. అతని మొత్తం హక్కులను సంరక్షించింది మరియు అతనిని తన బాధ్యతలో, ఆచరణలో, నిర్వాహణలో జవాబుదారుడిగా చేసింది మరియు ఆ గొప్ప జవాబుదారీతనాన్ని అతనిపై

అనివార్యం చేసింది. అంటే అతను తన కర్మల ద్వారా స్వయంగా తనకే హాని తలపెట్టడాన్ని లేదా ఇతరులకు హాని తలపెట్టడాన్ని నివారించింది.

18. ఇస్లాం ధర్మము ప్రతి ఒక్క పురుషునికీ మరియు స్త్రీకీ, జవాబుదారీ విషయంలో మరియు పాపపుణ్యాల ప్రతిఫలం విషయంలో సమానత్వాన్ని ప్రసాదించింది.

19. ఇస్లాం ధర్మం స్త్రీలకు గౌరవాన్ని ప్రసాదించింది మరియు స్త్రీలను పురుషుల బాధ్యతలో ఉంచినది మరియు స్థోమత కలిగిన పురుషులపై వారి పోషణ ఖర్చులను తప్పనిసరి చేసింది - కూతురి పోషణ ఖర్చును తండ్రిపై మరియు తల్లి సంరక్షణ ఖర్చును యువకుడు, సమర్థుడైన కుమారుడిపై, అలాగే భార్య పోషణ ఖర్చు బాధ్యతను భర్తపై విధించింది.

20. మరణం జీవితానికి శాశ్వత ముగింపు కాదు, మరణం అంటే 'మనిషి కార్యాచరణల గూటి నుండి ప్రతిఫలాల గూటికి చేరడం'. మృత్యువు శరీరం మరియు ఆత్మ రెండింటినీ కలిగి ఉంటుంది - ఆత్మ యొక్క చావు అంటే అది శరీరం నుండి వేరు చేయ బడటం, ఆ పిదప ప్రళయదినాన మళ్ళీ తిరిగి చేరడం. మరణాంతరం ఆత్మ మరొక శరీరంలో ప్రవేశించదు, మరో నూతన జన్మా ఎత్తదు. పునర్జన్మ అనే వాదన బుద్ధీ, ఆచరణలపరంగా ఏ విధంగానూ రూఢీ కాలేదు. దైవప్రవక్తల నుండి దీనిని రుజువు పర్చే ఎలాంటి సాక్ష్యాధారాలు లేవు.

21. ఇస్లాం ధర్మము దైవవిశ్వాసపు [ఈమాన్] గొప్ప

మౌలిక సూత్రాల ఆధారంగా విశ్వసించమని ఆహ్వానిస్తుంది. అవి అల్లాహ్ పై విశ్వాసం; ఆయన దైవదూతలపై విశ్వాసం; తౌరాతు, ఇంజీలు, జబూర్ (వాటి అసలు రూపంలో) మొదలైన పూర్వగ్రంథములపై మరియు పవిత్ర ఖుర్ఆన్ గ్రంథముపై విశ్వాసం; సమస్త దైవప్రవక్తల, సందేశహరులపై విశ్వాసంతో పాటు, 'వారందరిలో అంతిమ ప్రవక్త' అయిన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై విశ్వాసం; మరియు అంతిమ దినంపై విశ్వాసం; ఒకవేళ ఈ ప్రాపంచిక జీవితమే శాశ్వత ముగింపు, అంతం అయితే మన ఈ జీవిత ఉనికి పనికిరాని చెత్తలాంటిది అవుతుంది అని మనకు తెలుసు, కాబట్టి ఈ ప్రాపంచిక జీవితానికి పరమార్థాన్నిచ్చే మన విధివ్రాత (తక్దీర్) పై విశ్వాసం.

22. దైవప్రవక్తలు (అలైహిస్సలాం) అల్లాహ్ సందేశాలను వ్యాపింప చేయడంలో పరిశుద్ధులు. బుద్ధికి, సక్రమ నైతికతకు విరుద్ధమైన ప్రతిదాని నుండి పరిశుద్ధులు మరియు దైవసందేశహరులు అల్లాహ్ ధర్మాదేశాలను దాసులకు ఉపదేశించే గొప్ప బాధ్యత ఇవ్వబడిన వారు. దైవత్వం యొక్క ప్రత్యేకమైన లక్షణాలలో ఏ ఒక్కటీ వారిలో లేదు, వారు ఇతర సామాన్య మానవుల మాదిరిగా కేవలం మానవమాత్రులు మాత్రమే, అయితే అల్లాహ్ వారికి తన దివ్యవాణి పంపి దైవదౌత్య ప్రత్యేకతను ప్రసాదించినాడు.

23. ఇస్లాం ధర్మం, గొప్ప ఆరాధనల సూత్రాలతో ఏకైకుడైన

అల్లాహ్ ఆరాధన వైపునకు ఆహ్వానిస్తుంది. అవి: సలాహ్ (నమాజు) - ఇందులో ఖియాం [నిలబడటం], రుకూ [వంగటం], సజ్దా [సాష్టాంగం], అల్లాహ్ స్మరణ, ప్రశంస మరియు దుఆలు (ప్రార్థనలు) ఉంటాయి. ఒక ముస్లిం ప్రతీ రోజు ఐదు పూటలా నమాజు ఆచరిస్తాడు. నమాజు సమాజంలోని బేధాలను దూరం చేస్తుంది అంటే ధనిక, బీద, పాలకుడు మరియు పాలితుడు అందరూ నమాజులో ఒకే పంక్తిలో భుజానికి భుజం చేర్చి, ప్రక్కప్రక్కన నిలబడతారు. మరియు జకాతు దానం అంటే (అల్లాహ్ నిర్దారించిన షరతులతో, కొలతలతో) ధనికుల సంపదలోని ఒక చిన్న మొత్తాన్ని దానం చేయడం అనివార్యం చేయబడింది. ఇది పేదలలో, బీదలలో, అక్కరగల వర్గాలలో ఏడాదికి ఒకసారి పంచబడుతుంది. మరియు ఉపవాసం అంటే రమదాను నెలంతా పగటివేళ అన్నపానీయాలు, దాంపత్య సుఖాలు, త్యజించి నిష్ఠతో ఉపపాస వ్రతాన్ని ఆచరించడం. ఇది ఆత్మలో సంకల్పం మరియు సహనాన్ని బోధిస్తుంది. హజ్జ్ అంటే అల్లాహ్ గృహం 'కాబతుల్లా' దర్శనం కొరకు పవిత్ర మక్కా నగరానికి జీవితంలో ఒకసారి సామర్థ్యం స్తోమత కలిగిన ప్రతీ ఒక్కరూ వెళ్ళడం. ఈ హజ్జ్ పుణ్య క్షేత్రంలో పవిత్ర అల్లాహ్ ఆరాధన ప్రతీ ఒక్కరికీ సమానంగా ఉంటుంది, మరియు ఎలాంటి భేదభావాలకు, బంధాలకు, హోదాలకు తావు ఉండదు.

24. ఇస్లాం ధర్మములో ఆరాధనలను ప్రత్యేక పరిచే గొప్ప లక్షణాలలో ఒకటి ఏమిటంటే దాని ఆరాధనా విధానాలు, సమయాలు మరియు షరతులు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వీటిని శాసనాలుగా చేశాడు, దైవప్రవక్తలు (అలైహిస్సలాం) వీటిని వ్యాపింప జేశారు మరియు నేటి వరకు ఏ మానవుడు వీటిలో ఎలాంటి హెచ్చు తగ్గులు చేయ లేదు. ఈ ప్రధాన ఆరాధనల వైపునకే దైవప్రవక్తలంతా (అలైహిస్సలాం) పిలుపునిచ్చారు.

25. ఇస్లాం ధర్మము యొక్క ప్రవక్త 'ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ ఆయన ఇబ్రాహీం కుమారుడైన ఇస్మాయీల్ వంశానికి చెందినవారు, క్రీ.శ. 571వ సంవత్సరంలో మక్కా నగరంలో జన్మించారు, అక్కడే ప్రవక్తగా ప్రభవించారు. ఆపై మదీనాకు వలస వెళ్లారు, ఆయన ఏనాడూ తన జాతి ప్రజలతో కలిసి విగ్రహారాధనలలో పాల్గొన లేదు. కానీ ప్రాపంచిక బాహ్య వ్యవహారాలలో వారితో కలిసి పని చేసారు, ఆయన దైవదౌత్యం పొందక మునుపు నుంచే గొప్ప నైతికత కలిగి ఉన్నారు. ఆయన జాతి ప్రజలు ఆయనకు అల్ అమీన్ (అత్యంత నిజాయితీపరుడు) అనే బిరుదు ఇచ్చారు. నలభై సంవత్సరాల వయసుకు చేరిన తర్వాత, అల్లాహ్ గొప్ప దైవ సూచనలతో {అద్భుతాలతో} ఆయనను ప్రవక్తగా ఎంచు కున్నాడు. ఆ సూచనలలో అతి గొప్పది 'అల్-ఖుర్ఆన్' పవిత్ర గ్రంథము. ఇది దైవప్రవక్తకు ఇవ్వబడిన మహా గొప్ప

సూచన, మరి ఆ సూచన నేటి వరకు అలాగే స్వచ్ఛమైన రూపంలో మిగిలి ఉంది. అల్లాహ్ దాని ద్వారా ఇస్లాం ధర్మాన్ని పరిపూర్ణం చేసాడు మరియు దానిని దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లమ్ అహర్నిశలు కష్టించి ప్రజలకు అంద జేసారు, ఆయన 'అరవై మూడు 63 సంవత్సరాల వయస్సులో మరణించారు మరియు మదీనాలో సమాధి చేయబడినారు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసలల్లం, దైవసందేశహరుల, దైవప్రవక్తల పరంపరలో ప్రభవించిన అంతిమ ప్రవక్త. అల్లాహ్ ఆయనకు 'హిదాయతు' మరియు సత్యధర్మాన్ని ఇచ్చి పంపించాడు తద్వారా ఆయన ప్రజలను విగ్రహారాధన (షిర్క్), కుఫ్ర్ (అవిశ్వాసం), అజ్ఞానం వంటి అంధకారాల నుండి బయటికి తీసి తౌహీదు ఏకత్వం, ఈమాన్ (దైవవిశ్వస) ల జ్యోతి వైపునకు మార్గదర్శకం చేశారు. దీని గురించి అల్లాహ్ స్వయంగా సాక్ష్యమిస్తూ 'తానే స్వయంగా ప్రవక్తను అల్లాహ్ వైపు ఆహ్వానించే దాయీగా చేసి పంపానని తెలిపినాడు.

26. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెచ్చిన ఇస్లామీయ షరీఅతు దైవసందేశాలు మరియు ప్రభుత శాసనాలలో చిట్టచివరిది. ఈ షరీఅతు పరిపూర్ణమైనది, ఇందులో ప్రజల ధర్మ సంస్కరణ, ప్రాపంచిక సంస్కరణలు ఉన్నాయి. ఇది అతి ప్రధానంగా ప్రజల ధర్మాన్ని, ప్రాణాన్ని, సంపదను, బుద్ధిని మరియు సంతానాన్ని సంరక్షిస్తుంది.

అంతేకాదు, మునుపటి ధర్మశాసనాలు పరస్పరం ఒకదానిని ఒకటి రద్దు పరుచుకున్నట్లుగానే ఈ షరీఅతు మునుపటి ధర్మశాసనాలను రద్దు పరుస్తుంది.

27. పరమ పవిత్రుడైన అల్లాహ్, అంతిమంగా తన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా పంపిన ఇస్లాం ధర్మాన్ని తప్ప మరే ఇతర ధర్మాన్నీ ఆమోదించడు మరియు ఎవరైతే ఇస్లామేతర ధర్మంపై జీవిస్తారో, అల్లాహ్ వారిని ఎన్నటికీ ఆమోదించడు.

28. అల్ ఖుర్ఆన్ అల్ కరీమ్ - ఈ పవిత్ర గ్రంథాన్ని అల్లాహ్, తన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం పై వహీ (దివ్యవాణి) ద్వారా అవతరింపచేశాడు. ఇది సమస్త లోకాల ప్రభువైన అల్లాహ్ యొక్క వాక్కు. ఇలాంటి గ్రంథాన్ని పోలిన దాన్ని లేదా కనీసం దీనిలోని ఒక సూరహ్ (అధ్యాయం) వంటి దాన్ని తయారు చేసి తీసుకు రమ్మని అల్లాహ్ మానవులకు మరియు జిన్నాతులకు సవాలు విసిరాడు. ఈ సవాలు నేటి వరకు అలాగే స్థిరంగా ఉంది. అంతేగాక, పవిత్ర ఖుర్ఆన్ మిలియన్ల కొద్దీ ప్రజలను అబ్బుర పరిచే అనేక ముఖ్యమైన ప్రశ్నలకు సమాధానము ఇస్తున్నది. ఈ మహోన్నత ఖుర్ఆన్ గ్రంథము అది అవతరించిన అరబీ భాషలో నేటి వరకు భద్రంగా ఉంది. ఇతర దివ్యగ్రంథాలకు భిన్నంగా, ఇంత వరకు దీనిలోని ఒక్క అక్షరం కూడా మార్పులు చేర్పులకు గురి కాలేదు. ఇది

ప్రపంచ వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో ముద్రించబడింది, ప్రచురించబడింది. ఇది అద్భుతమైన ఒక గొప్ప గ్రంథము. దీని పారాయణం లేదా భావానువాదాల పఠనం పుణ్య ప్రదమైనది. దీని అసలు ప్రతి ప్రవక్త (స) మాట్లాడిన అరబీ భాషలో ముద్రించ బడింది మరియు అనేక భాషలలో అనువదించ బడింది. ఇదే విధంగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సున్నతు సంప్రదాయాలు, హదీథు బోధనలు మరియు జీవిత చరిత్ర కూడా సురక్షితంగా భద్రపరచ బడినాయి. అంతేకాదు విశ్వాసనీయ వరుస ఉల్లేఖకుల శ్రేణి ప్రకారం నిక్షిప్తం చేయబడినాయి. పవిత్ర అల్ ఖుర్ఆన్ అల్ కరీమ్ మరియు ప్రవక్త (స) యొక్క సున్నతులు - ఇవి రెండూ ఇస్లామీయ ఆదేశాలకు మరియు షరీఅతుకు ముఖ్యమైన మౌలిక పునాదులు. అల్ ఇస్లాములో దాని వైపు ఆపాదించబడిన ప్రముఖుల వ్యవహారాలకు ఎలాంటి స్థానం లేదు. ఇది కేవలం దైవవాణి ఆధారంగా మాత్రమే ప్రజలకు మార్గదర్శకం చేస్తుంది; అంటే అల్ ఖుర్ఆన్ అల్ కరీమ్ మరియు దైవప్రవక్త సున్నతు సంప్రదాయాల ఆధారంగా మాత్రమే.

29. తల్లిదండ్రుల పట్ల ఇహ్'సాన్ చేయమని సంతానానికి వసియ్యతు (తాకీదు) ద్వారా ఇస్లాం ఆదేశిస్తున్నది, ఒకవేళ తల్లిదండ్రులు ఇస్లామేతరులైనా సరే.

30. మాటలలో, కార్యాలలో న్యాయశీలతను పాటించాలని,

చివరికి శత్రువులతో కూడా అలాగే వ్యవహరించాలని ఇస్లాం ధర్మము ఆదేశిస్తున్నది.

31. సమస్త సృష్టిరాశులతో ఉత్తమంగా మెలగాలని ఇస్లాం ధర్మము ఆదేశిస్తున్నది మరియు అత్యుత్తమ నడవడిక, సత్కార్యాల వైపుకు ఆహ్వానిస్తుంది.

32. ప్రశంసనీయ ప్రవర్తనలను అలవర్చుకోవాలని ఇస్లాం ధర్మము ఆదేశిస్తున్నది. అవి: సత్యసంధత, అమానతులు చెల్లించడం, పవిత్రత, బిడియం, ధైర్యం, ఔదార్యం, దయా, జాలి, అక్కరగలవారికి మరియు బలహీనులకు సహాయం, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం, ఇరుగు పొరుగువారితో సత్ప్రవర్తన, బంధుత్వాన్ని కొనసాగించడం, జంతువుల పట్ల దయ జూపడం మొదలైనవి.

33. ఇస్లాం ధర్మం స్వచ్ఛమైన, పరిశుద్ధమైన తినే, త్రాగే ఆహార పదార్థాలను హలాలు (ధర్మసమ్మతం) చేసింది మరియు హృదయాలను, శరీరాన్ని, ఇంటిని పరిశుభ్రంగా ఉంచమని ఆదేశించింది. అలాగే నికాహ్ ను కూడా ప్రవక్తలు ఆదేశించినట్లు హలాలు చేసింది. వారు ప్రతి స్వచ్ఛమైన దాన్నీ పాటించమని ఆజ్ఞాపించారు.

34. మరియు ఇస్లాం నిషిద్ధ మూలాలను నిషేధించింది, ఉదాహరణకు: షిర్కు బిల్లాహ్, కుఫ్రు బిల్లాహ్, విగ్రహారాధన, అల్లాహ్ గురించి అజ్ఞాన ప్రేలాపనలు, సంతానాన్ని హత మార్చడం, పవిత్ర ప్రాణాన్ని తీయడం, భూమిలో అల్లకల్లోలం

రేకెత్తించడం, చేతబడి, గోప్యమైన మరియు స్పష్టమైన హేయకృత్యాలు, వ్యభిచారం, స్వలింగ సంపర్కం మరియు వడ్డీలను నిషేధించింది. మృత పదార్థాలు తినడం నిషేధించింది. విగ్రహాల మరియు ప్రతిమల పేరు మీద జిబహ్ (బలి) చేసినది నిషేధించబడింది మరియు పంది మాంసం, సర్వమాలిన్యాలు, రాక్షసపనులను నిషేధించింది. అనాధల సొమ్మును అన్యాయంగా తినడం, తూనికల్లో దండి కొట్టడం మరియు రక్తసంభంధాన్ని తెంచుకోవడం నిషేధించింది. ఈ నిషిధాలపై దైవప్రవక్తలందరూ ఏకీభవించారు.

35. ఇస్లాం: చెడు అనైతికతలను వారిస్తున్నది. అవి: అసత్యం, మోసం, ద్రోహం, అమానతులో ద్రోహం, అసూయ, చెడు పన్నాగం, దొంగతనం, దౌర్జన్యం, పీడ మరియు ప్రతీ అసహ్యకరమైన పని నుండి ఆపుతున్నది.

36. ఇస్లాం ధర్మము ఈ క్రింది వాటితో కూడిన కొన్ని ఆర్థిక వ్యవహారాలను నిషేధిస్తుంది: వడ్డీ, హాని, వంచన, మోసం, అన్యాయం, ద్రోహం లేదా రాజ్యాలకు, తెగలకు, వ్యక్తులకు సర్వసాధారణంగా హాని కల్గించే ఇత్యాదివి.

37. ఇస్లాం ధర్మం మనిషి బుద్ధిని రక్షిస్తుంది మరియు దాన్ని నష్టపరిచే ప్రతీ వస్తువు నుండి రక్షిస్తుంది ఉదాహరణ: మద్యపానం. బుద్ధి గొప్పతనాన్ని పెంచుతుంది. అలాగే బుద్ధిని జవాబుదారితనం కొరకు కేంద్రబిందువుగా చేసింది. బుద్ధిని విగ్రహారాధన, అన్యచెడుల సంకెళ్ళ నుండి విముక్త

పరిచింది. ఇస్లాంలో ఒక తెగ వారికి మరొక తెగ వారిపై ప్రత్యేకంగా ప్రాధాన్యతలు, తీర్పులు లేవు. సమస్త ఆదేశాలు మరియు చట్టాలు, శాసనాలు సరైన బుద్ధికి అనుగుణంగా మాత్రమే ఉన్నాయి. న్యాయం మరియు వివేకమైన తీర్పుకు ఇది అనుగుణంగా ఉంటుంది.

38. అసత్య మతాలు మరియు దాని ఉపాసకులు అందులో ఉన్న వైరుధ్యాలను మరియు బుద్ధిని వ్యతిరేకించే అంశాలను అర్థం చేసుకోలేక పోయినప్పుడు, మతాధికారులు మానవ బుద్ధికి అందని స్థాయిలో మతం ఉందని, మతాన్ని అర్థం చేసుకోవడంలో లేదా దాన్ని గ్రహించడంలో మానవ మెదడుకు, బుద్ధికి తగిన శక్తి లేదని ఉపాసకులకు చెప్పి భ్రమ కలిగిస్తూ వచ్చారు. కానీ ఇస్లాం 'ధర్మం', బుద్ధిని ప్రకాశింపచేసే కాంతిగా భావించింది; అసత్య మతాల వారు మనిషి తమ బుద్ధిని, వివేకాన్ని వదలి కేవలం వారినే అవలంబించాలని కోరుకుంటారు కానీ ఇస్లాం ధర్మం మాత్రం మనిషి తన బుద్ధిని మేల్కొలిపి, తాను అనుసరిస్తున్న విషయాల వాస్తవాలను, సత్యాసత్యాలను తెలుసు కోవాలని ప్రోత్సహిస్తున్నది.

39. ఇస్లాం ధర్మం నిజమైన విజ్ఞాన శాస్త్రాన్ని గౌరవిస్తున్నది. స్వంత మనోవాంఛలకు అతీతంగా వైజ్ఞానిక పరిశోధనలను ప్రోత్సహిస్తున్నది. మన ఉనికినీ మరియు మన చుట్టూ ఉన్న విశ్వాన్నీ పరిశోధించమని, దీర్ఘాలోచన చేయమని

ఆహ్వానిస్తున్నది మరియు జ్ఞానానికి సంబంధించిన నిజమైన వైజ్ఞానిక శాస్త్రీయ ఫలితాలు ఇస్లాం ధర్మానికి విరుద్ధంగా లేవు మరియు అవి ఇస్లాం ధర్మంతో విభేదించుట లేదు.

40. అల్లాహ్' ను విశ్వసించి, ఆయనకు విధేయత చూపుతూ, దైవప్రవక్తలను సత్యమని ధృవీకరిస్తూ విశ్వసించే వారిని మినహాయించి, ఇతరులను అల్లాహ్ పరలోకంలో అంగీకరించడు, వారి ఆచరణలకు ప్రతిఫలమివ్వడు మరియు తన షరీఅత్ శాసనాల ప్రకారం జరిగే ఆరాధనలను మాత్రమే ఆయన ఆమోదిస్తాడు. అలాంటప్పుడు మనిషి అల్లాహ్'ను ఎలా తిరస్కరించగలుగుతున్నాడు మరియు తన కర్మలకు మంచి ప్రతిఫలాన్ని ఎలా ఆశిస్తున్నాడు? ఎవరైతే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు మిగతా ప్రవక్తలందరినీ విశ్వసిస్తారో, వారి విశ్వాసాన్ని తప్పించి, అల్లాహ్ మరెవ్వరి విశ్వాసాన్నీ ఆమోదించడు.

41. నిశ్చయంగా సమస్త దైవసందేశహరుల లక్ష్యం మనిషికి న్యాయమైన ధర్మం అందించడం. అప్పుడే అతను సర్వ లోకాల ప్రభువైన అల్లాహ్ పట్ల చిత్తశుద్ధిగల దాసుడిగా మారతాడు మరియు మానవ ఆరాధనల నుండి, తాత్కాలిక సుఖభోగాల నుండి, హేయకార్యాల నుండి విముక్తి పొందుతాడు. ఇస్లాం ధర్మం ఏ మనిషిని కూడా మహిమాన్వితుడిగా అంగీకరించదు, మానవ స్థాయికి మించి వారిని పైకి లేపదు, వారిని ప్రజల ప్రభువులుగా, దేవుళ్ళుగా మార్చదు.

42. ఇస్లాం ధర్మములో తౌబా'ను అల్లాహ్ షరీఅతు బద్దమైనదిగా చేశాడు: అంటే మనిషి తన ప్రభువు వైపుకు మరలడం, పాపాన్ని విడిచిపెట్టడం. మనిషి యొక్క వెనుకటి పాపాలను ఇస్లాం ధర్మం ప్రక్షాలిస్తుంది. తౌబా చేసుకోవడం వలన వెనుకటి పాపాలు మన్నించబడతాయి మనుషుల, ఫాదరీల, బాబాల ఎదుట మనిషి తాను చేసిన తప్పిదాలను ఒప్పు కోవలసిన (confess) అవసరం అస్సలు లేదు.

43. ఇస్లాం ధర్మంలో, మనిషికి మరియు అల్లాహ్'కి మధ్య సంబంధం ప్రత్యక్షంగా ఉంది. కాబట్టి మీకు మరియు మీ దైవానికి మధ్య ఎవ్వరూ మధ్యవర్తిగా ఉండనవసరం లేదు. తన ప్రభువు యొక్క దైవత్వంలో, పోషకత్వంలో ఇతరులను భాగస్వామిగా చేయడాన్ని లేదా ఇతరులను ఆయనకు సాటి కల్పించడాన్ని ఇస్లాం ధర్మము నిషేధిస్తున్నది.

44. ఈ సందేశపు చివరలో మేము గుర్తు చేస్తున్నవిషయం ఏమిటంటే ప్రజలు విభిన్న కాలాలు, విభిన్న జాతీయతలు మరియు విభిన్న దేశాలుగా చీలి ఉన్నారు. జీవన విధానంలో, కార్యకలాపాలలో, వాతావరణంలో పూర్తి మానవ సమాజం ఆలోచనల రీత్యా విభిన్నంగా ఉంది. వారి లక్ష్యాలు వేర్వేరుగా ఉన్నాయి. కాబట్టి వారికి మార్గనిర్దేశం చేయడానికి ఒక మార్గదర్శకం, వారిని ఒకచోట చేర్చే వ్యవస్థ, వారిని రక్షించడానికి ఒక పాలకుడి అవసరం ఉంది. అందుచేత మహనీయ దైవప్రవక్తలు దైవవాణి ఛాయలో వారసులుగా

ఉదయించారు. వారు ప్రజలను ఉత్తమ మార్గదర్శకమైన రుజుమార్గంలోకి నడిపించారు, ధర్మశాస్త్రం ప్రకారం వారిని సంస్కరించారు, వారి మధ్య సత్యబద్ధమైన, న్యాయమైన తీర్పు ఇచ్చారు. ఈ ప్రవక్తలను మరియు వారి సమీప కాలానికి చెందిన సజ్జనులను అంగీకరించడం వలన ప్రజల వ్యవహారాలు సరళమార్గంలోకి వస్తాయి. మహోన్నతుడైన అల్లాహ్, ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం యొక్క దైవదౌత్యంతో ప్రవక్తల పరంపరను ముగిస్తూ సమస్త దైవదౌత్యాలకు సీలు వేశాడు. మరియు అల్లాహ్'ను చేరడానికి ప్రజల కొరకు ఆయనను చిట్టచివరి మార్గదర్శకంగా, కారుణ్యంగా మరియు జ్యోతిగా చేశాడు.

45. కాబట్టి, ఓ మనిషీ! మూఢ సంప్రాదాయాలను, మూఢ అనుసరణలు విడిచి, అల్లాహ్ కొరకు చిత్తశుద్ధితో స్వచ్ఛంగా జీవించమని నేను నిన్ను ఆహ్వానిస్తున్నాను మరియు నీ మరణాంతరం ఆ అల్లాహ్ వైపుకు మరలడం నిశ్చయం అనే విషయాన్ని గుర్తుపెట్టుకో! నీ స్వీయ మనుగడను, నీ చుట్టూ ఆవరణలను పరిశీలించు మరియు ఇస్లాం స్వీకరించు, అపుడే ఇహపర లోకాల సంతోషాలు నీ కైవసం అవుతాయి. ఒకవేళ నీవు ఇస్లాం స్వీకరించాలని ఆశిస్తే "అష్'హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహ్ వ అష్'హదు అన్న ముహమ్మదన్ రసూలుల్లాహ్" (నేను సాక్ష్యమిస్తున్నాను అల్లాహ్ తప్ప నిజఆరాధ్యుడు ఎవ్వడూ లేడు మరియు నేను

సాక్ష్యమిస్తున్నాను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయన యొక్క ప్రవక్త) అని సాక్ష్యమివ్వాలి మరియు అల్లాహ్'కు సాటిగా ఆరాధించే ప్రతీ అసత్య దైవాలతో తెగత్రెంపులు చేసుకోవాలి మరియు 'అల్లాహ్ సమాధులలో ఉన్న వారిని తిరిగి బ్రతికించి లేపుతాడు, వారి పాపపుణ్యాల లెక్కలు తీసుకోవడం, ప్రతిఫలాలు ప్రసాదించడం, తగిన శిక్షలు విధించడం సత్యం' అని విశ్వసించాలి. ఈ సాక్ష్యం ఇవ్వగానే నీవు ఒక ముస్లిముగా మారతావు. దీని తర్వాత నీవు అల్లాహ్ ను, షరీఅతు ధర్మశాసనం ప్రకారం ఆరాధించాలి - అంటే నమాజు స్థాపించాలి, జకాతు చెల్లించాలి, ఉపవాసాలు పాటించాలి, స్థోమత ఉంటే హజ్జ్ కూడా చేయవలసి ఉంటుంది.

***

te271v2.0 - 27/03/2026

جمعية خدمة المحتوى
الإسلامي باللغات

9 786035 172943

بيان الإسلام
Islam Made Clear